Sakshi

Dt 06/03/16.

# మెట్రోరైల్.. వరల్డ్ నెంబర్ వన్



హెచ్ఎమ్మార్ ఎండీతో సమావేశమైన నీతి ఆయోగ్ ప్రతినిధులు

సాక్షి,సిటీబ్యూరో: మెట్రో రైలు నిర్మాణంలో అనుసరిస్తున్న వ్యూహాత్మకమైన విధానాలు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు ఆ ప్రాజెక్టును ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాయని నీతి ఆయోగ్ సలహాదారు సునీత సంఘీ, డైరెక్టర్ జితేంద్రసింగ్‌లు అన్నారు. వీరు హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని శనివారం కలిసి ప్రాజెక్టుపై చర్చించారు. పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న మెట్రో రైలు భారీ ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. ఉప్పల్‌లోని మెట్రో రైలు డిపో, ఉప్పల్, నాగోల్‌లోని రైల్వే స్టేషన్లు సైతం ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. హెచ్ఎమ్మార్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీకి మెట్రో రైలు చక్కటి పరిష్కారం కాబోతోందన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ బేస్డ్ ట్రైన్ కంట్రోల్ వ్యవస్థ గురించి వివరించారు.